సిద్దిపేట | ఆదివారం | 15-03-2026 | సంపుటి: 3 | సంచిక: 287 | పేజీలు: 8 | వెల:రూ.2/- https:yaadharthavaadhi.in ఎడిటర్: బింగి సత్తయ్య
CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, NIZAMBAD, MAHBOOBNAGAR, KARNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAMUNDRY, VIZAG

### కాంగ్రెస్, టిడిపి పాలనలోనే
# మూసీ నష్టపోయింది



- కాంగ్రెస్ ప్రభుత్వానిది మూసీ భూముల ఆక్రమణ పథకం
- ప్రజలకు నష్టం లేకుండా మూసీ సుందరీ కరణ చేయొచ్చు
- అవినీతి కోసమే లక్షన్నర కోట్లతో మూసీ ప్రణాళిక
- నది అభివృద్ధికి మేం వ్యతిరేకం కాదు
- పేదల ఇళ్లు కూలగొడతామంటే ఒప్పకోం
- మూసీ భూములపై రేవంత్ కన్ను
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, యదార్ధవాది విలేకరి, మార్చి 14 : బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.16,000 కోట్లతో ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీని అభివృద్ధి చేసే ప్రణాళికలు సిదం చేసిందని, ఇప్పటికే ఉప్పల్, నాగోల్ ప్రాం తాల్లో 6 కి.మీ మేర విజయవంతంగా అభివృద్ధి చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు.

## పర్యావరణ పరిరక్షణ అటవీ
# అభివృద్ధిపై ప్రీ—బడ్జెట్ సమీక్ష



- సచివాలయంలో ఉన్నతాధికారులతో విస్తృత సమావేశం
- అటవీ విస్తరణ, వన్యప్రాణి సంరక్షణపై సమగ్ర చర్చ
- సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో బడ్జెట్ కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశం
- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

ప్రకృతి వనరులను పరిరక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణతో పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే విధంగా ప్రాధాన్యతా అంశాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ సమతుల్య విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలిపారు.

హైదరాబాద్, యదార్ధవాది విలేకరి, మార్చి 14 : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పర్యావరణ మరియు అటవీ శాఖలకు సంబంధించిన ప్రీ–బడ్జెట్ సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ, అటవీ విస్తరణ, హరితాభివృద్ధి కార్యక్రమాల అమలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు మరియు అటవీ వనరుల సమర్థ వినియోగంపై ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించారు. రాబోయే బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. సమావేశంలో రాష్ట్రంలో పచ్చదనం పెంపు కోసం చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని అధికారులు వివరించారు.

### గ్రీన్ కార్డుల కోసం
# చోరీల డ్రామా




- అమెరికాలో 11 మంది భారతీయులు అరెస్ట్
- యూ వీసా కోసం దోపిడీ కథలు సృష్టించిన ముఠా
- పలు రాష్ట్రాల్లో దర్యాప్తు కొనసాగింపు

02

### పాడేరు నియోజకవర్గంలో జనసేన ఆవిర్భావ దినోత్సవం



02

- పార్టీ పతాకం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## నర్మెట్టలో ఆయిల్ పామ్
# ఫ్యాక్టరీ ఏర్పాట్ల పరిశీలన



- ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈనెల 22న ప్రారంభం
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్
- పరిశ్రమ ప్రారంభానికి అధికారులు వేగంగా ఏర్పాట్లు

సిద్దిపేట, యదార్ధవాది విలేకరి, మార్చి 14 : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్స వానికి సంబంధించి ఏర్పాట్లను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈనెల 22న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యాక్టరీ ప్రారంభించనున్న నేపథ్యంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఫ్యాక్టరీ ప్రాంగ ణాన్ని సందర్శించి ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికా రులు చేపడుతున్న పనుల గురించి వివరాలు తెలుసుకున్న మంత్రి, ప్రారం భోత్సవ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఫ్యాక్టరీ ప్రారంభానికి అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. నర్మెట్టలో ఏర్పాటైన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రాంతీయ రైతులకు ఎంతో ఉపయోగపడు తుందని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం లభించడంతో పాటు రైతులకు మెరుగైన ఆదాయం అందే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ ఫ్యాక్టరీ ప్రారంభం తర్వాత స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు పేర్కొన్నారు. రైతులు పండించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్ సౌకర్యం కల్పించడంతో పాటు వ్యవసాయ రంగానికి కొత్త అవకాశాలు తెరుచుకుంటాయని తెలిపారు. రైతులు పండించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్ సౌకర్యం కల్పించడంతో పాటు వ్యవసాయ రంగానికి కొత్త అవకాశాలు తెరుచుకుంటాయని తెలి పారు.

# బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం

- మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క
- షీ స్పార్క్స్ 2026 కార్యక్రమంలో ప్రసంగం
- ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాలతోనే మార్పు సాధ్యమైంది
- మహిళల ఆర్థిక సాధికారతపై ప్రభుత్వ చర్యలు

న్యూఢిల్లీ, యదార్ధవాది విలేకరి, మార్చి 14 : బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్యం కల్పించిన అవకాశాల ఫలితమని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ తెలిపారు.




# బీసీ రక్షణ చట్టం .!



- బీసీలపై దూషణలకు కఠిన చర్యలు తీసుకునేలా ప్రతిపాదనలు
- విజయవాడలో మంత్రుల సమక్షంలో కీలక సమావేశం
- బీసీ సంఘాల అభిప్రాయాలు కూడా పరిగణ నలోకి తీసుకునే నిర్ణయం

బీసీల సామాజిక భద్రతను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు

02

## వీరజవాన్లకు నివాళులు
# అర్పించిన ఉపరాష్ట్రపతి

- ధర్మశాలలోని స్టేట్ వార్ మెమోరియల్ వద్ద పుష్పాంజలి
- సైనికుల త్యాగం దేశానికి శాశ్వత స్ఫూర్తి అని వ్యాఖ్య
- హిమాచల్ సైనికుల ధైర్యసాహసాలను కొనియాడిన ఉపరాష్ట్రపతి



03

ధర్మశాల, యదార్ధవాది విలేకరి, మార్చి 14 : భారత ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ ధర్మశాలలోని స్టేట్ వార్ మెమోరియల్ వద్ద వీరజవాన్లకు పుష్పాంజలి ఘటించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులను స్మరించుకుంటూ ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం సేవలందించిన వీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ ఉపరాష్ట్రపతి గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిమాచల్ ప్రదేశ్ పర్వతాలు, లోయలు దేశానికి ఎన్నో తరాల సైనికులను అందించాయని అన్నారు. ఆ ప్రాంతం నుంచి వచ్చిన సైనికులు చూపిన ధైర్యసాహసాలు, దేశభక్తి దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చాయని పేర్కొన్నారు. దేశ రక్షణలో వారు చూపిన కర్తవ్యనిబద్ధత ప్రశంసనీయమని అన్నారు. మన



- **ప్రకృతి సహజ పద్ధతుల వైపు రైతుల అడుగులు**
- **రసాయన రహిత ఆహారానికి పెరుగుతున్న డిమాండ్**
- **పర్యావరణ పరిరక్షణకు సేంద్రీయ సాగు మార్గం**

ఆధునిక వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం పెరిగిన నేపథ్యంలో సేంద్రీయ వ్యవసాయం ప్రాధాన్యం మళ్లీ పెరుగుతోంది. ఆరోగ్యకరమైన ఆహారం అందించడంలో సేంద్రీయ సాగు కీలక పాత్ర పోషిస్తుంది. ప్రకృతిని కాపాడుతూ సాగు చేసే ఈ పద్ధతి భూమి సారాన్ని పెంచడమే కాకుండా మనుషుల ఆరోగ్యాన్ని కూడా రక్షించగలదని నిపుణులు చెబుతున్నారు. అందుకే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సేంద్రీయ వ్యవసాయంపై ఆసక్తి పెరుగుతోంది.

సేంద్రీయ వ్యవసాయం అనేది ప్రకృతి సహజ పద్ధతులను అనుసరించి సాగు చేసే వ్యవసాయ విధానం. ఇందులో రసాయన ఎరువులు, హానికరమైన పురుగుమందులు వాడకుండా పశువుల పేడ, కంపోస్ట్ ఎరువులు, ఆకుపచ్చ ఎరువులు వంటి సహజ పదార్థాలను ఉపయోగిస్తారు. ఈ విధంగా సాగు చేసిన పంటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే వినియోగదారులు కూడా సేంద్రీయ ఉత్పత్తులపై ఆసక్తి చూపుతున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా రసాయన ఎరువుల వినియోగం అధికమవడంతో నేల సారవంతత తగ్గిపోతున్నదని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేలలో సహజ పోషకాలు తగ్గిపోవడం వల్ల పంటల నాణ్యత కూడా ప్రభావితమవుతోంది. ఈ పరిస్థితుల్లో సేంద్రీయ వ్యవసాయం నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి మంచి పరిష్కారంగా భావిస్తున్నారు. రసాయన పురుగుమందుల వినియోగం వల్ల మన ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయి. ఆహార పదార్థాల్లో ఉండే రసాయన అవశేషాలు దీర్ఘకాలంలో అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే సేంద్రీయ పద్ధతుల్లో పండించిన పంటలు ఆరోగ్యానికి మంచివిగా భావిస్తున్నారు.

సేంద్రీయ వ్యవసాయం రైతులకు కూడా దీర్ఘకాలంలో లాభదాయకంగా ఉంటుంది. ప్రారంభ దశలో కొంత కష్టంగా అనిపించినప్పటికీ సహజ పద్ధతులను అలవాటు చేసుకున్న తర్వాత ఖర్చులు తగ్గుతాయి. అదేవిధంగా సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్లో అధిక ధర లభించడం రైతులకు మంచి ఆదాయాన్ని అందిస్తుంది.

ప్రస్తుతం అనేక రాష్ట్రాల్లో రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. రైతులకు సేంద్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వాలు కూడా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు పలు పథకాలు అమలు చేస్తున్నాయి.

సేంద్రీయ వ్యవసాయం ద్వారా పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుంది. రసాయనాల వినియోగం తగ్గడం వల్ల నేల, నీరు, గాలి కాలుష్యం తగ్గుతుంది. ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో ఈ పద్ధతి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీని వల్ల భవిష్యత్తు తరాలకు సహజ వనరులను కాపాడుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రజల్లో అవగాహన పెరుగుతున్న కొద్దీ సేంద్రీయ ఉత్పత్తులపై డిమాండ్ కూడా పెరుగుతోంది. మార్కెట్లలో సేంద్రీయ పండ్లు, కూరగాయలు, ధాన్యాలకు ప్రత్యేక స్థానం ఏర్పడుతోంది. ఇది రైతులకు కూడా కొత్త అవకాశాలను తెరుస్తోంది. సేంద్రీయ వ్యవసాయం గ్రామీణాభివృద్ధికి కూడా దోహదపడుతుంది. సహజ వనరులను ఉపయోగించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రైతులు స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయడానికి ఇది సహాయపడుతుంది. భవిష్యత్తులో వ్యవసాయ రంగం స్థిరంగా అభివృద్ధి చెందాలంటే సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అత్యంత అవసరం. రైతులు, వినియోగదారులు, ప్రభుత్వం కలిసి పనిచేస్తే సేంద్రీయ సాగు విస్తరించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి మార్గం సుగమమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. ప్రభుత్వాలు కూడా సేంద్రీయ సాగును ప్రోత్సహించేందుకు వివిధ పథకాలను అమలు చేస్తున్నాయి. రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేంద్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నారు.

సేంద్రీయ వ్యవసాయం ద్వారా పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుంది. రసాయనాల వినియోగం తగ్గడం వల్ల నేల, నీరు, గాలి కాలుష్యం తగ్గుతుంది. ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో ఈ పద్ధతి కీలకంగా పనిచేస్తుంది. ఆరోగ్యకరమైన ఆహారం కోసం ప్రజల్లో సేంద్రీయ ఉత్పత్తులపై ఆసక్తి పెరుగుతోంది. రసాయన అవశేషాలు లేకుండా పండే పంటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని భావిస్తూ వినియోగదారులు సేంద్రీయ ఉత్పత్తులను ప్రాధాన్యంగా తీసుకుంటున్నారు. ఇది రైతులకు కూడా మంచి అవకాశాలను కల్పిస్తోంది. సేంద్రీయ వ్యవసాయం భవిష్యత్తులో వ్యవసాయ రంగానికి స్థిరమైన మార్గాన్ని చూపుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రైతులు, వినియోగదారులు, ప్రభుత్వం కలిసి పనిచేస్తే సేంద్రీయ సాగు విస్తరించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని వారు సూచిస్తున్నారు.

**బడ్జెట్ కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశం**

- **ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**



హైదరాబాద్, యదార్థవాది విలేకరి, మార్చి 14 : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పర్యావరణ మరియు అటవీ శాఖలకు సంబంధించిన ప్రీ–బడ్జెట్ సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ, అటవీ విస్తరణ, హరితాభివృద్ధి కార్యక్రమాల అమలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు మరియు అటవీ వనరుల సమర్థ వినియోగంపై ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించారు. రాబోయే బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. సమావేశంలో రాష్ట్రంలో పచ్చదనం పెంపు కోసం చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని అధికారులు వివరించారు. అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు చేపట్టిన ప్రణాళికలు, హరితహారం వంటి కార్యక్రమాల అమలు పరిస్థితులు, అడవుల సంరక్షణ చర్యలు వంటి అంశాలను సమీక్షించారు. అటవీ ప్రాంతాల్లో వృక్ష సంపదను పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు సహజ వనరులను సంరక్షించాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వన్యప్రాణి సంరక్షణ అంశంపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అడవుల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వన్యప్రాణుల నివాస ప్రాంతాలను రక్షించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అడవుల్లో అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని ఆయన తెలిపారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ దిశగా ప్రజల భాగస్వామ్యాన్ని కూడా విధంగా అటవీ ఆధారిత అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. ప్రకృతి వనరులను పరిరక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణతో పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే విధంగా ప్రాధాన్యతా అంశాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ సమతుల్య విధానాన్ని అమలు చేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్, టిడిపి పాలనలోనే మూసీ నష్టపోయింది

- **కాంగ్రెస్ ప్రభుత్వానిది మూసీ భూముల ఆక్రమణ పథకం**
- **ప్రజలకు నష్టం లేకుండా మూసీ సుందరీకరణ చేయొచ్చు**
- **అవినీతి కోసమే లక్షన్నర కోట్లతో మూసీ ప్రణాళిక**
- **నది అభివృద్ధికి మేం వ్యతిరేకం కాదు**
- **పేదల ఇళ్లు కూలగొడతామంటే ఒప్పుకోం**
- **మూసీ భూములపై రేవంత్ కన్ను**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




హైదరాబాద్, యదార్థవాది విలేకరి, మార్చి 14 : బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.16,000 కోట్లతో ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీని అభివృద్ధి చేసే ప్రణాళికలు సిద్ధం చేసిందని, ఇప్పటికే ఉప్పల్, నాగోల్ ప్రాం తాల్లో 6 కి.మీ మేర విజయవంతంగా అభివృద్ధి చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.లక్షన్నర కోట్ల అంచనాలతో సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తూ విధ్వంసానికి పాల్పడు తోందని విమర్శించారు. హిమాయత్ సాగర్ వేదికగా ఆయన మూసీ పునరుజ్జీవం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ వర్సెస్ పబ్లిక్ పాయిం ట్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి డీటెయిల్డ్ ప్లానింగ్ రిపోర్టు లేకుం డా సోషల్ ఇంఫాక్ట్ స్టడీ, ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ స్టడీ వంటి నివేదికలు, ప్రజలతో ఎలాంటి చర్చలు లేకుండా వేలమంది ఇండ్లను కూలగొడతామని కాంగ్రెస్ ప్రభు త్వం భయాందోళనకు గురిచేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూసేకరణ చట్టాలను, ఇతర నిబంధనలను అన్నింటినీ పాతర వేసి వేల కోట్ల అవినీతికి తెగబడుతున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ భూదాహానికి రేవంత్ రెడ్డి లక్షల కోట్ల అవినీతి ప్రణాళి కలను వ్యతిరేకిస్తమన్నారు. పార్టీలకతీతంగా హైదరాబాద్ నగర ప్రజలను కాపాడు కుంటాం.. రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలు పణంగా పెట్టి ఉద్యమాలు చేసి సాధించు కున్న భూమి పుత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవి నీతిని ఎదుర్కొంటామన్నారు. రెండేళ్ల పాటు మూసీ బాధితులు సమష్టిగా ప్రభుత్వంపై పోరాడితే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరి ఇళ్లను, భూములను కాపాడతా మని కేటీఆర్ హామీ ఇచ్చారు. కోట్ల ఖర్చు పెట్టి స్టార్ హోటల్లో రేవంత్ రెడ్డి పిపిటి ఇస్తే,మూసీని ఎలా అభివృద్ధి చేయవచ్చో బాధితులతో కలిసి ఈరోజు మేము వివరి స్తున్నాం. నిజాం కట్టించిన అద్భుతమైన జంట జలాశయాలను ఖరాబ్ చేసింది కాంగ్రెస్ పార్టీనే. దశాబ్దాలపాటు అధికా రంలో ఉన్న కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాల పాలన ఫలితంగానే మూసీ సర్వనాశనం అయింది.

**వందల కిలోమీటర్ల నమామి గంగేకి ఖర్చు 42 వేల కోట్లు**

వందల కిలోమీటర్ల నమామి గంగేకి ఖర్చు 42 వేల కోట్లు. 55 కి.మీ మూసీకి లక్షన్నర కోట్లు ఎందుకు ఖర్చవుతుందనే మా ప్రశ్నకు రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి వ్యవహారం చూస్తుంటే మూసీ కోసం కాకుండా మూసీ పక్కన ఉన్న భూముల కోసం పనిచేస్తున్నాడు.. స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తే తప్పేమిటి అని అంటున్నారు. గాంధీ విగ్రహం పెడతా అంటున్న రేవంత్ రెడ్డి గాంధీ మునిమనువడు తుషార్ గాంధీ ఆయన పేరుతో మూసీలో దోపిడీ చేయవద్దని విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదు. ప్రజల ఇళ్లను కూగొట్టాలని మా పార్టీ ఏనాడు మూసీ అభివృద్ధి ప్రణాళికలో భావించలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వేల ఇండ్లను కూలగొట్టే ప్రణాళికను తయారు చేసింద న్నారు. మూసీ అభివృద్ధిలో భాగంగా మూసీ కి ఓఆర్ఆర్ నుంచి ఓఆర్ఆర్ వరకి ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణంతోపాటు, మూసీలో మురికిని మొత్తం తీసివేసేలా ఎస్టీపీల నిర్మాణాన్ని కోసం ప్రణాళిక రూపొందించి, ఆ మేరకు రూ.3,800 కోట్లకు పైగా నిధులతో ఎస్టీపీల నిర్మాణం ప్రారంభిం చాము. వీటి నిర్మాణం పూర్తి అవుతే ఒక్క చుక్క కూడా మురికి నీరు మూసీలోకి చేరదు. దీంతోపాటు గోదావరి నుంచి నీళ్లు తీసుకువచ్చి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మూసీలోకి మంచినీళ్లను వదలాలని ప్రణాళిక సిద్ధం చేశాము. దానికోసం కేవలం 1100 కోట్ల తో కొండపోచమ్మ నుంచి నీళ్లు తీసుకు వచ్చే అవకాశం ఉంది. కానీ ఇదే కార్యక్రమానికి అంచనాలు 10 వేల కోట్లకి పెంచి రేవంత్ రెడ్డి కొత్త ప్లాన్ ద్వారా కరప్షన్ కోసం ప్రయత్నం చేస్తున్నాడు. వరద నీటిని అడ్డుకోవడం కోసం ఎన్ఎస్ డీపీ అనే ఒక ప్రత్యేక పథకాన్ని కూడా ప్రారంభించాము. దీంతోపాటు మూసీలో చెక్ డ్యామ్‌లు, మూసీ పైన బ్రిడ్జిల నిర్మాణానికి ప్రణాళిక రూపొం దించామన్నారు. వాక్ వేలు, సైక్లింగ్ ట్రాక్‌లు, పార్కులు ఇలా అన్నింటిని గత ప్రభుత్వ ప్రణాళికలో పొందుపరిచాము. ఇవన్నీ కలిపి సమగ్రంగా అభివృద్ధి చేయ డానికి మాకు వచ్చిన అంచనా వ్యయం కేవలం 16,000 కోట్ల రూపాయలు మాత్రమే. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇవన్నీ పక్కన పెట్టి లక్షల కోట్ల రూపాయల ఖర్చు మూసీ పైన పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం బఫర్ జోన్ పేరు చెప్పి ప్రజలను భయపెట్టి వారి ఇళ్లను కూలుస్తోంది. కేవలం డబ్బులున్న వాళ్లకే బఫర్ జోన్లు ఉంటాయా? రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డికుంట బఫర్ జోన్‌లో ఉన్నది కదా.. దాని గురించి ఎందుకు మాట్లాడటం లేదు? వాళ్ళ సోదరుడి ఇల్లు హైదరాబాద్‌లో బఫర్ జోన్‌లో ఉంది. మంత్రుల ఫామ్ హౌస్‌లు, ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నా ఎందుకు వాటిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 20 ఏళ్ల కింద కట్టుకున్న అపార్ట్‌మెంట్‌లను, ఇళ్లను కూలగొడతా అంటున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మూసీ బఫర్ జోన్‌లో కడుతున్న రియల్ ఎస్టేట్ సంస్థల అపార్ట్‌మెంట్‌లను మాత్రం ముట్టుకోనని చెబుతున్నాడు. ఇప్పుడు బఫర్ జోన్ లో ఉన్న వాటిని కులగోట్టి తిరిగి అవే బఫర్ జోన్లో భారీ భవనాలు కడతా అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3,300 ఎకరాల భూమిపైన కన్నేసి మూసీ ప్రణాళికను తెరపైకి తీసుకువచ్చారు. ఈ మొత్తం భూముల విలువ రూ.1,50,000 కోట్లు. ఈ పేదల భూముల కోసమే రేవంత్ రెడ్డి ఈ రియల్ ఎస్టేట్ వ్యాపార ఆధారిత మూసీని రూపొందిస్తున్నారు. ఒక్క డిజైన్ చేసే కంపెనీకే రూ.160 కోట్లను ఇచ్చారంటే ఎంత అవినీతి జరుగుతున్నదో అర్థం చేసుకోండి. మూసీ బాధితుల ఇళ్లకు జీరో విలువ ఉందని బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు దిగవద్దని రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. కేవలం ఒకటి రెండు అపార్ట్‌మెంట్ వాసులకు ఇళ్లు కట్టించి తగిన స్థలం ఇస్తామని చెబుతున్న రేవంత్ రెడి అదే సూత్రం అందరు బాధితులకు వర్తింపజేస్తారా అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలి. రేవంత్ రెడ్డికి తన కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిన 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన పరిహారం ఎంత అనే అంశంపైన అవగాహన కూడా లేదు. ఎవరికీ నష్టం లేకుండా మూసీని అభివృద్ధి చేసే గత ప్రభుత్వ ప్రణాళిక రేవంత్ రెడ్డి దగ్గర ఉన్నది. దాన్ని చూసి కేవలం ₹16,000 కోట్లతో ఖర్చుతో మూసీని అభివృద్ధి చేయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆ ప్రణాళికను ముందుకు తీసుకుపోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మూసీ బాధితులు ప్రభుత్వ ప్రణాళికలపై ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. దశాబ్దాలుగా స్థిరపడి జీవనం సాగిస్తున్న తమ బతుకులను ఆగం చేయవద్దు అంటూ విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో విప్ వివేకానంద గౌడ్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ తదితరులు బాధితుల పక్షాన నిలిచారు.

# బీసీ రక్షణ చట్టం .!

- **బీసీలపై దూషణలకు కఠిన చర్యలు తీసుకునేలా ప్రతిపాదనలు**
- **విజయవాడలో మంత్రుల సమక్షంలో కీలక సమావేశం**
- **బీసీ సంఘాల అభిప్రాయాలు కూడా పరిగణనలోకి తీసుకునే నిర్ణయం**

విజయవాడ, యదార్థవాది విలేకరి, మార్చి 14 : బీసీల సామాజిక భద్రతను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. విజయవాడ తాడిగడపలోని బీసీ డైరెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో 'బీసీ రక్షణ చట్టం' విధివిధానాల రూపకల్పనపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సహచర మంత్రులు కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు పాల్గొనగా, వర్చువల్ ద్వారా మంత్రులు సుభాష్, ఎస్. కొండపల్లి, సత్యకుమార్ పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో పాటు ఉన్నతాధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీలపై కులం లేదా వృత్తి పేరుతో దూషణలు జరిగితే కఠిన చర్యలు తీసుకునేలా బలమైన చట్టాన్ని రూపొందించేందుకు ముసాయిదా సిద్ధం చేసినట్లు తెలిపారు. బీసీల గౌరవాన్ని కాపాడే విధంగా చట్టం ఉండాలని, వారికి సామాజిక భద్రత కల్పించడమే ప్రధాన లక్ష్యమని సమావేశంలో చర్చించారు. దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో అమలు కానున్న ఈ చట్టంపై విస్తృత స్థాయిలో చర్చలు జరపాలని నిర్ణయించారు. బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో బీసీలకు ఆత్మగౌరవంతో కూడిన రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు పేర్కొన్నారు. బీసీల హక్కులను కాపాడుతూ వారికి సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్, యదార్థవాది విలేకరి, మార్చి 14 : రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ ప్రాంతంలో రహదారి విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో సుమారు రూ.10 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 2 లేన్ రహదారిని 4 లేన్ రహదారిగా విస్తరించే అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగర పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఈ రహదారి విస్తరణతో స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగర పరిధి విస్తరిస్తున్న కొద్దీ వాహనాల రాకపోకలు కూడా గణనీయంగా పెరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం రెండు లేన్లుగా ఉన్న ఈ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించడం ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గడమే కాకుండా ప్రజలకు సురక్షితమైన ప్రయాణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రహదారి విస్తరణ పూర్తయిన తర్వాత ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు సమయం ఆదా కావడంతో పాటు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారుతుందని తెలిపారు. ప్రస్తుతం సౌకర్యాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. హయత్‌నగర్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను మరింత మెరుగుపర్చేందుకు ఇలాంటి ప్రాజెక్టులు ఎంతో అవసరమని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో నగర పరిసర ప్రాంతాల్లో మరిన్ని రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన మరియు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. నగర అభివృద్ధి వేగానికి అనుగుణంగా అన్ని రంగాల్లో మౌలిక వసతులను విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# రైతుల సమస్యలపై మంత్రి ఉత్తమ్‌కు లేఖ రాసిన హరీష్ రావు

- రిజర్వాయర్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపణ
- కాలువల భూసేకరణకు రూ.30 కోట్లు కేటాయిం చాలని డిమాండ్
- కొత్త ఆయకట్టు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వ్యాఖ్య



సిద్దిపేట, యదార్థవాది విలేకరి, మార్చి 14 : కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన రిజర్వాయర్ల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఈ విషయంపై రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. అన్నపూర్ణ, రంగనాయకసాగర్, శ్రీకొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ల అభివృద్ధి పనులు గత రెండేళ్లుగా నిలిచిపోయాయని లేఖలో పేర్కొన్నారు. 2020 నుంచి 2023 మధ్య కాలంలో ఈ రిజర్వాయర్ల ద్వారా ప్రధాన మరియు డిస్ట్రిబ్యూటరీ కాలువలను పూర్తి చేసి సిద్దిపేట జిల్లాలో సుమారు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టించామని హరీష్ రావు తెలిపారు. ప్రతి యాసంగి కాలంలో కాలువల ద్వారా చెరువులు, కుంటలు, వాగులు, చెక్‌డ్యామ్‌లు నేరుగా ఆయకట్టుకు నీరు అందించడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందని పేర్కొన్నారు. దీని వల్ల పంట దిగుబడులు కూడా గణనీయంగా పెరిగాయని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని ఆయన విమర్శించారు. గత 27 నెలలుగా రిజర్వాయర్ల అభివృద్ధికి సంబంధించి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, ఈ కాలంలో ఒక్క గజం కాలువ కూడా తవ్వలేదని హరీష్ రావు పేర్కొన్నారు. మైనర్ మరియు సబ్ మైనర్ కాలువల నిర్మాణానికి భూసేకరణ చేపట్టాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై పలుమార్లు లేఖల ద్వారా, ఫోన్ ద్వారా మరియు వ్యక్తిగతంగా కూడా మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు హరీష్ రావు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన "తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు" అనే నినాదం సిద్దిపేట జిల్లాలో అమలు చేసే అవకాశం ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వల్ల అది సాధ్యం కావడం లేదని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్ ప్యాకేజ్–10 కోసం రూ.15 కోట్లు, రంగనాయకసాగర్ ప్యాకేజ్–11 కోసం రూ.15 కోట్లు కేటాయించాలని హరీష్ రావు లేఖలో కోరారు. మొత్తం రూ.30 కోట్లు కేటాయిస్తే భూసేకరణ పూర్తయ్యి అదనంగా లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కొత్త ఆయకట్టు పనులు ముందుకు సాగడం లేదని హరీష్ రావు విమర్శించారు. వేలాది మంది రైతులు ఈ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారని, వెంటనే కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం నిధులు మంజూరు చేయాలని రైతుల తరపున ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి




- రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో సౌహార్ద వాతావరణం
- జోగిపేటలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ కార్యక్రమం
- సామరస్యానికి ప్రతీకగా ఇలాంటి కార్యక్రమాలు : మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి, యదార్థవాది విలేకరి, మార్చి 14 : రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ కేంద్రం జోగిపేటలోని శ్రీరామ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి మంత్రి ఇఫ్తార్ విందులో పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసం ఆత్మశుద్ధి, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సౌహార్దం, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం భారతీయ సంస్కృతి ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, డీఆర్వో పాండు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు, నియోజకవర్గ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా వైద్యాధికారి డా. వసంత్ కుమార్, డీఎస్పీ సత్తయ్య గౌడ్, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు ఇతర అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బట్టి విక్రమార్క కుటుంబాన్ని కలిసిన సీఎం చంద్రబాబు



- నూతన దంపతులను ఆశీర్వదించిన సీఎం
- మంత్రులు శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి హాజరు

హైదరాబాద్, యదార్థవాది విలేకరి, మార్చి 14 : హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆయనకు సాదర స్వాగతం పలికారు. ప్రజాభవన్‌లో జరిగిన ఈ సమావేశం సందర్భంగా బట్టి విక్రమార్క కుటుంబ సభ్యులతో చంద్రబాబు నాయుడు ఆత్మీయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య మరియు కోడలు సాక్షిని చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి జరిగిన ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. వారు కూడా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ సమావేశం ప్రత్యేకంగా నిలిచింది. ప్రత్యేకంగా సమయం కేటాయించి ప్రజాభవన్‌కు విచ్చేసి కుటుంబ సభ్యులను కలిసినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల నాయకుల మధ్య ఆత్మీయ వాతావరణం కనిపించింది.

# ఇండో–అమెరికా ఒప్పందంపై నిరసన దీక్షలో మంత్రి సీతక్క

న్యూఢిల్లీ, మార్చి 14 : ఇండో–అమెరికా ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీలోని ఇండియన్ యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన నిరసన దీక్షలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండే ఏ ఒప్పందాన్నైనా కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. భారతదేశ స్వావలంబనను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని, రైతులు, కార్మికులు మరియు సాధారణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. దేశ ప్రయోజనాలు, ప్రజల హక్కులను కాపాడే విషయంలో యువత ముందుండి పోరాడటం అభినందనీయమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి తమ అభిప్రాయాలను వ్యక్తపరచే హక్కు ఉందని ఆమె తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకునే నిర్ణయాలు ప్రజలకు మేలు చేసేలా ఉండాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.



- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడి పెళ్లి వేడుక
- సాయి సాకేత్ రెడ్డి – ఐశ్వర్యలకు ఆశీర్వాదాలు
- ప్రముఖుల సమక్షంలో ఘనంగా వివాహం

గద్వాల, యదార్థవాది విలేకరి, మార్చి 14 : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాలలో జరిగిన వివాహ వేడుకలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి మరియు ఐశ్వర్యల వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నూతన దంపతులకు సంతోషకరమైన జీవితాన్ని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. వివాహ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు అతిథులు పాల్గొని నూతన దంపతులను అభినందించారు. కార్యక్రమం ఘనంగా నిర్వహించగా పెద్ద సంఖ్యలో అతిథులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడంతో వివాహ వేడుకకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. నూతన దంపతులకు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఉంచారు. నిందితులు ముఠాగా ఏర్పడి ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్లు, మద్యం దుకాణాలు, ఇతర స్టోర్ల వద్ద దోపిడీలు జరిగినట్లు చూపించి తరువాత తాము బాధితులమంటూ యూ వీసాలకు దరఖాస్తు చేసే ప్రయత్నం చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో నేరం నిరూపితమైతే నిందితులకు ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు 2.5 లక్షల డాలర్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి

## తిరుకల్యాణానికి మంత్రికి ఆహ్వానం



- దేవాదాయ శాఖ డైరెక్టర్ మర్యాదపూర్వకంగా ఆహ్వానం
- శ్రీరామనవమి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు
- మంత్రిని కలిసి ఆహ్వానించిన ఆలయ అధికారులు

హైదరాబాద్, మార్చి 14 : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామివారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం అందించారు. ఈ మేరకు దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, ఆలయ ఈవో మరియు అర్చకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ నెల 27న జరిగే శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం ఆలయంలో జరిగే తిరుకల్యాణ మహోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా భక్తులను ఆకర్షిస్తాయి. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఈ వేడుకలకు హాజరై శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో ఆలయ అధికారులు ఈ సంవత్సరం కూడా వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వేడుకలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను మంత్రికి వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపడుతున్నామని తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా జరిగే తిరుకల్యాణం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించే గొప్ప ఉత్సవమని పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా ఆహ్వానం అందించిన ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం ఆలయం రాష్ట్రానికి ముఖ్యమైన ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని పేర్కొంటూ వేడుకలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు.

# వీరజవాన్లకు నివాళులు అర్పించిన ఉపరాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

మన సైనికులు చూపిన ధైర్యం, త్యాగం దేశ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని ఉపరాష్ట్రపతి తెలిపారు. దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన వారి సేవలను దేశం ఎప్పటికీ మరచిపోదని అన్నారు. వీరజవాన్ల త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశానికి సేవ చేయడం గొప్ప బాధ్యత అని, సైనికుల త్యాగం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుందని ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ అన్నారు. దేశం కోసం సేవ చేయాలనే విలువలను యువతలో పెంపొందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.



వాషింగ్టన్, మార్చి 14 : అమెరికాలో అక్రమంగా నివసిస్తూ వీసా మోసాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై 11 మంది భారతీయులను పోలీసులు అరెస్ట్ చేశారు. గ్రీన్ కార్డులు పొందేందుకు చోరీలు జరిగాయన్నట్లు నాటకాలు ఆడినట్లు దర్యాప్తు అధికారులు వెల్లడించారు. దోపిడీ ఘటనల్లో తాము బాధితులమని కట్టుకథలు అల్లి యూ వీసా పొందేందుకు ప్రయత్నించినట్లు అమెరికా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు తెలిపారు. హింసాత్మక నేరాల్లో బాధితులైన విదేశీయులు అమెరికాలో చట్టబద్ధంగా ఉండేందుకు యూ వీసాకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ వీసా ద్వారా వలసదారులకు పని అనుమతులు లభించడంతో పాటు కొన్ని సంవత్సరాల తరువాత గ్రీన్ కార్డు పొందే అవకాశం ఉంటుంది. ఈ నిబంధనను ఆసరాగా చేసుకుని కొందరు వలసదారులు మోసాలకు పాల్పడినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి మసాచుసెట్స్, కెంటకీ, ఒహాయో తదితర రాష్ట్రాల్లో 11 మంది భారతీయులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. వీరిలో ఒకరిని భారత్‌కు డిపోర్ట్ చేయగా మరో ఆరుగురిని కోర్టులో హాజరుపరచి విడుదల చేశారు. మిగతా నలుగురిని రిమాండ్‌లో ఉంచారు. నిందితులు ముఠాగా ఏర్పడి ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్లు, మద్యం దుకాణాలు, ఇతర స్టోర్ల వద్ద దోపిడీలు జరిగినట్లు చూపించి తరువాత తాము బాధితులమంటూ యూ వీసాలకు దరఖాస్తు చేసే ప్రయత్నం చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో నేరం నిరూపితమైతే నిందితులకు ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు 2.5 లక్షల డాలర్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ఇరాక్‌లో విమాన ప్రమాదం..

### అమెరికా వైమానిక దళ అధికారి మృతి

- కేసీ–135 స్ట్రాటోట్యాంకర్ విమానం కూలిపోవడంతో విషాదం
- మొత్తం ఆరుగురు సిబ్బంది మృతి చెందిన ఘటన
- పైలట్ అరియానా బూషే మరణంపై సంతాపం



బాగ్దాద్, మార్చి 14 : పశ్చిమ ఇరాక్‌లో జరిగిన విమాన ప్రమాదంలో అమెరికా వైమానిక దళానికి చెందిన పైలట్ ఫస్ట్ లెఫ్టినెంట్ అరియానా ఎ. బూషే మృతి చెందినట్లు సమాచారం. కేసీ–135 స్ట్రాటోట్యాంకర్ విమానం కూలిపోవడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న మొత్తం ఆరుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. సైనిక విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరగడం అమెరికా వైమానిక దళాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఫస్ట్ లెఫ్టినెంట్ అరియానా బూషే తన సేవా కాలంలో ఎంతో నిబద్ధతతో పనిచేసిన అధికారిగా గుర్తింపు పొందారు. ఆమెకు విమానయానంపై అపారమైన ఆసక్తి ఉండేదని, విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో పనిచేసేవారని సహచరులు గుర్తుచేసుకున్నారు. విమాన ప్రమాదం ఎలా జరిగింది అనే అంశంపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. సైనిక విధుల్లో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి అమెరికా వైమానిక దళ అధికారులు నివాళులర్పించారు. అరియానా బూషే మృతి పట్ల సహచరులు, కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రతి కాల్ సైన్ వెనుక ఒక వ్యక్తి జీవితం, కుటుంబం, కలలు ఉంటాయని గుర్తుచేసుకుంటూ ఆమెకు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## భారత్-సింగపూర్ నౌకాదళాల మధ్య భద్రతా సహకారంపై చర్చలు

న్యూఢిల్లీ, యదార్థవాది విలేకరి, మార్చి 14 : రీఫ్‌క్యాప్ గవర్నింగ్ కౌన్సిల్ 20వ సమావేశం సందర్భంగా భారత తీరరక్షక దళం డైరెక్టర్ జనరల్ పరమేశ్ శివమణి సింగపూర్ నౌకాదళాధిపతి రియర్ అడ్మిరల్ షాన్ వాట్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సముద్ర భద్రత, పరస్పర సహకారం, ప్రాంతీయ స్థిరత్వం వంటి అంశాలపై ఇద్దరు అధికారులు విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ఇండో–పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భద్రతను బలోపేతం చేయడం, నౌకాదళాల మధ్య సమాచార మార్పిడి పెంచడం, సముద్ర దోపిడీలు మరియు అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు ఉమ్మడి చర్యలు చేపట్టడం వంటి అంశాలపై చర్చించారు. అంతర్జాతీయ సముద్ర మార్గాల భద్రతకు ఇరు దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని కూడా ఈ సమావేశంలో ప్రస్తావించారు. భారత్ మరియు సింగపూర్ నౌకాదళాల మధ్య ఇప్పటికే ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఇరు పక్షాలు కట్టుబడి ఉన్నట్లు ఈ సమావేశం ద్వారా స్పష్టమైంది.

ఢిల్లీలోని ఐఐటి ప్రాంగణంలో జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తన జీవిత ప్రయాణం, ప్రజాసేవలోకి వచ్చిన విధానం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ చూపుతున్న మహిళలను ఒకే వేదికపైకి తీసుకురావడం సంతోషకరమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడంలో సహాయపడతాయని చెప్పారు. తాను రాజకీయ తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని మంత్రి తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి ప్రవేశించానని చెప్పారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితంలో పెద్ద మలుపు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక, ఆర్థిక మార్పుకు



దోహదపడుతున్నారని చెప్పారు. బ్యాంకు లింకేజీలు, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్ ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు.

# నిర్భయ నిధి కింద ములుగు జిల్లా ఎంపిక

- కేంద్ర మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క
- మహిళలు, బాలికల భద్రత కోసం ప్రత్యేక ప్రాజెక్టు
- క్రెచ్ వర్కర్ల వేతనాల పెంపు కోరిన మంత్రి



న్యూఢిల్లీ, యదార్థవాది విలేకరి, మార్చి 14 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్భయ నిధి పథకం కింద 'మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు' కార్యక్రమానికి తెలంగాణలోని ములుగు జిల్లాను ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవిని ఢిల్లీలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ములుగు జిల్లాను ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఎంపిక చేయడం మహిళల భద్రత, సాధికారతకు పెద్ద అడుగుగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ములుగు జిల్లాలో మహిళలు మరియు బాలికల భద్రత, గౌరవం, రాకపోకల సౌకర్యాలను మెరుగుపరిచే చర్యలు చేపట్టనున్నారు. జెండర్ స్పందన కలిగిన మౌలిక వసతులు, ఆధునిక నిఘా వ్యవస్థలు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలు ఏర్పాటు చేయడం ద్వారా మహిళలకు మరింత భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ములుగులో ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసేందుకు అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీలో జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి సీతక్క కేంద్రమంత్రికి తెలిపారు. మహిళా సాధికారత, భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి సీతక్క అభినందించారు. తెలంగాణలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల రక్షణను మరింత బలోపేతం చేయవచ్చని ఆమె పేర్కొన్నారు. మహిళలు మరియు బాలికలు భయపడకుండా స్వేచ్ఛగా సంచరించే వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇదే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పాలనా' పథకం కింద పనిచేస్తున్న క్రెచ్ వర్కర్లు, హెల్పర్ల వేతనాలను పెంచాలని మంత్రి సీతక్క కేంద్ర మంత్రిని కోరారు. ప్రస్తుతం క్రెచ్ వర్కర్లకు నెలకు రూ.5,500, హెల్పర్లకు రూ.3,000 మాత్రమే గౌరవ వేతనం ఇస్తున్నారని, ఇది వారు నిర్వహిస్తున్న బాధ్యతలకు సరిపోదని ఆమె వివరించారు. ఒక క్రెచ్‌లో దాదాపు 25 మంది పిల్లల సంరక్షణ బాధ్యతను నిర్వహించడం ఎంతో కీలకమని, ప్రస్తుత జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకుని వేతనాలను పెంచడం అవసరమని ఆమె తెలిపారు. పనిచేసే తల్లులకు అండగా నిలిచే ఈ పథకం విజయవంతంగా కొనసాగాలంటే సిబ్బందికి సరైన గౌరవ వేతనాలు అందించాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సాధికారత, శిశు సంక్షేమం కోసం పనిచేస్తున్న సిబ్బంది ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఇరాన్ యుద్ధనౌక సిబ్బందిని వెనక్కి పంపిన భారత్

- కొచ్చిలో నిలిచిన ఐరిస్ లావన్ నౌక
- అత్యవసరం కాని సిబ్బంది ప్రత్యేక విమానంలో స్వదేశానికి
- శ్రీలంక సమీపంలో దాడిలో మరణించినవారి మృతదేహాలు తరలింపు



కొచ్చి, యదార్థవాది విలేకరి, మార్చి 14 : ఇరాన్‌కు చెందిన యుద్ధనౌక ఐరిస్ లావన్‌లో ఉన్న అత్యవసరం కాని సిబ్బందిని భారత్ వెనక్కి పంపింది. ఈ నెల 1న ఇరాన్‌కు చెందిన ఈ యుద్ధనౌకలో సాంకేతిక లోపం తలెత్తడంతో ఇరాన్ ప్రభుత్వం భారత్‌ను సంప్రదించింది. దీనికి స్పందించిన భారత్ మానవతా దృక్పథంతో నౌకను కొచ్చి పోర్టులో లంగరు వేసేందుకు అనుమతించింది. ఆ తర్వాత ఈ నెల 4 నుంచి ఐరిస్ లావన్ నౌక 183 మంది సిబ్బందితో కొచ్చి తీరంలోనే నిలిచింది. నౌకలో తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిష్కరించే ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరం లేని సిబ్బందిని వెనక్కి పంపే నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో నౌకలో ఉన్న అత్యవసరం కాని సిబ్బందిని ప్రత్యేక విమానంలో ఇరాన్‌కు తరలించారు. ప్రస్తుతం ఐరిస్ లావన్ నౌకలో సుమారు 50 మంది అత్యవసర సిబ్బంది మాత్రమే మిగిలి ఉన్నారని సమాచారం. వీరు నౌక మరమ్మతులు మరియు అవసరమైన సాంకేతిక పనులు పూర్తయ్యే వరకు కొచ్చిలోనే ఉండనున్నారు. ఆ తర్వాత పరిస్థితులు అనుకూలిస్తే మిగిలిన సిబ్బంది కూడా స్వదేశానికి చేరుకునేలా ఏర్పాట్లు చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా ఈ నెల 4న శ్రీలంక సమీప సముద్ర జలాల్లో జరిగిన దాడిలో మునిగిపోయిన మరో ఇరాన్ యుద్ధనౌకలో పలువురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన ఘటన కూడా వెలుగులోకి వచ్చింది. ఆ ఘటనలో మరణించిన సిబ్బందిలో గుర్తించిన 80 మంది ఇరానీయుల మృతదేహాలను స్వదేశానికి తీసుకెళ్లేందుకు ఇరాన్ ప్రత్యేక విమానాన్ని పంపింది. కొలంబో నుంచి మృతదేహాలను తీసుకువచ్చిన ఆ విమానం శుక్రవారం రాత్రి కొచ్చి విమానాశ్రయానికి చేరుకుంది. అక్కడి నుంచి అవసరమైన ప్రక్రియలు పూర్తయ్యాక ఆ మృతదేహాలను ఇరాన్‌కు తరలించారు. ఇక ఐరిస్ లావన్ నౌకలో మిగిలిన సిబ్బంది కూడా త్వరలోనే ఆర్మేనియా రాజధాని యెరెవాన్‌కు చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా ఇరాన్‌కు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మొత్తం ఘటన నేపథ్యంలో కొచ్చి పోర్టులో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ పరిణామాలు పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## హెలికాప్టర్ ల్యాండింగ్ ప్రాంతంలోకి దూసుకెళ్లిన ఎద్దు



- బీహార్‌లో ముఖ్యమంత్రి పర్యటనలో కలకలం
- ల్యాండింగ్‌కు ముందు హెలిప్యాడ్ వద్ద అప్రమత్తమైన పోలీసులు
- భద్రతా ఏర్పాట్ల మధ్య తాత్కాలిక గందరగోళం

బేగుసరాయ్, యదార్థవాది విలేకరి, మార్చి 14 : బీహార్ రాష్ట్రంలోని బేగుసరాయ్ జిల్లాలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ పర్యటన సందర్భంగా అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగాల్సిన ప్రదేశంలోకి ఒక్కసారిగా ఓ ఎద్దు దూసుకురావడంతో అక్కడ కొద్దిసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యమంత్రి రాకకు కొద్దిసేపటి ముందు ఈ ఘటన జరగడం స్థానికంగా కలకలం రేపింది. హెలిప్యాడ్ వద్ద ఇప్పటికే పోలీసులు, భద్రతా సిబ్బంది భారీగా మోహరించి ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఒక్కసారిగా ఎద్దు హెలికాప్టర్ ల్యాండింగ్ ప్రాంతంలోకి ప్రవేశించడంతో అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎద్దును అక్కడి నుంచి తరిమేందుకు పోలీసులు పరుగులు తీస్తూ పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడినప్పటికీ, పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని హెలిప్యాడ్ పరిసరాలను మళ్లీ ఖాళీ చేశారు. అనంతరం భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేసి ముఖ్యమంత్రి రాకకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు. చివరికి పరిస్థితి పూర్తిగా అదుపులోకి రావడంతో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ పర్యటన యథావిధిగా కొనసాగింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



- ఏజెన్సీ ప్రాంత రోడ్లను పరిశీలించిన నేతలు

పాడేరు, యదార్థవాది విలేకరి, మార్చి 14 : పాడేరు నియోజకవర్గంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారుమూల గిరిజన గ్రామమైన ఓనూరులో ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ స్థాపన నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పురోగతిని అధికారులు వివరించగా, పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని అన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని నేతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఆన్‌లైన్‌లోనే గ్యాస్ బుకింగ్ చేయాలి

- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- బ్లాక్ మార్కెటింగ్ అరికట్టేందుకు కొత్త నియమాలు
- పట్టణాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజుల రీఫిల్ గడువు
- గ్యాస్ సరఫరాపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న మంత్రి



అమరావతి, యదార్థవాది విలేకరి, మార్చి 14 : రాష్ట్రంలో గ్యాస్ సరఫరా మరియు వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని స్పష్టం చేశారు. ఈ విధానం అమలు చేస్తే బ్లాక్ మార్కెటింగ్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా గ్యాస్ సిలిండర్లను పొందుతున్నారని ఆయన వివరించారు. గ్యాస్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఎవరైనా గ్యాస్ సిలిండర్లను అక్రమంగా విక్రయించడం లేదా దుర్వినియోగం చేయడం వంటి చర్యలకు పాల్పడితే ప్రభుత్వం మరియు గ్యాస్ కంపెనీలు కఠిన చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు. గ్యాస్ వినియోగాన్ని నియంత్రించేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల గడువు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు విధించినట్లు ఆయన వెల్లడించారు. డబుల్ సిలిండర్ కనెక్షన్ ఉన్న వినియోగదారులకు కూడా రీఫిల్ బుకింగ్‌పై పరిమితులు విధించినట్లు మంత్రి వివరించారు. ఇలాంటి వినియోగదారులు 32 రోజుల తర్వాత మాత్రమే తదుపరి సిలిండర్ బుకింగ్ చేసుకునేలా నియమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఈ చర్యలు ఎంతో ఉపయోగ పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడుతున్నప్పటికీ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రులు, హాస్టళ్లు మరియు గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. అవసరమైన చోట్ల సరఫరా కొనసాగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. దేశీయంగా గ్యాస్ ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రిఫైనరీలకు సూచనలు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం దేశ అవసరాల్లో సుమారు 10 నుంచి 20 శాతం వరకు గ్యాస్ ఉత్పత్తి దేశంలోనే జరుగుతోందని ఆయన చెప్పారు. భవిష్యత్తులో దేశీయ ఉత్పత్తి పెంచడం ద్వారా సరఫరా సమస్యలను తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. హోటల్ రంగంతో కూడా ప్రభుత్వం చర్చలు జరుపుతోందని మంత్రి తెలిపారు. గ్యాస్ కొరత పరిస్థితుల్లో హోటళ్లు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా బొగ్గుతో నడిచే తందూరి బట్టీలు వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను వినియోగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. సోలార్ కుకింగ్ వంటి పర్యావరణహిత విధానాలను కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని మంత్రి పేర్కొన్నారు. కొన్ని ప్రధాన ఆలయాల్లో ఇప్పటికే స్టీమ్ కుకింగ్ విధానం అమలులో ఉందని గుర్తుచేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రత్యామ్నాయ వంట విధానాలను మరింతగా ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ ధరలు పెరగకుండా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. వినియోగదారులు అధిక ధరలు చెల్లించాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్యాస్ సరఫరా పరిస్థితిపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆర్‌టీజీఎస్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. గ్యాస్ సరఫరా పరిస్థితి, పంపిణీ విధానం, వినియోగ నియంత్రణ వంటి అంశాలపై చర్చించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. గ్యాస్ కొరతను ఆసరాగా చేసుకుని అధిక ధరలు వసూలు చేసే హోటళ్లు లేదా వ్యాపార సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రభుత్వం పరిస్థితిని దగ్గరగా పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.

## గ్యాస్ కొరతతో సిలిండర్ చోరీలు.. ద్వారకాతిరుమలలో ఘటన



- అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి గ్యాస్ సిలిండర్ ఎత్తుకెళ్లిన దొంగలు
- గ్యాస్ కొరతను ఆసరాగా చేసుకుంటున్న నేరగాళ్లు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

ఏలూరు, యదార్థవాది విలేకరి, మార్చి 14 : ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధం ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాలపై పడుతోంది. ఈ పరిస్థితుల వల్ల చమురు, గ్యాస్ సరఫరాల్లో అంతరాయం ఏర్పడి భారత్‌లో కూడా ప్రభావం కనిపిస్తోంది. ముఖ్యంగా వంటగ్యాస్ కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లు సకాలంలో అందక ప్రజలు గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గ్యాస్ కొరతను ఆసరాగా చేసుకుని కొంతమంది బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. దీనికి తోడు కొంతమంది దొంగలు గ్యాస్ సిలిండర్లనే లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న ఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. గ్యాస్ సిలిండర్లకు డిమాండ్ పెరగడంతో వాటిని దొంగిలించి విక్రయించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో గ్యాస్ సిలిండర్ చోరీ ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా ఓ ఇంట్లోకి అర్ధరాత్రి సమయంలో దొంగలు చొరబడి వంటగ్యాస్ సిలిండర్‌ను ఎత్తుకెళ్లారు. ఇంటి యజమానులు పని మీద బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి సిలిండర్ కనిపించకపోవడంతో ఈ ఘటన బయటపడింది. ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ జరిగిన ప్రాంతంలో సీసీటీవీ కెమెరాలు మరియు ఇతర ఆధారాల ఆధారంగా దొంగలను గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గ్యాస్ కొరత పరిస్థితుల్లో ఇలాంటి ఘటనలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు పేర్కొన్నారు.

## మన్రేగా పరిరక్షణ యాత్రలో పాల్గొన్న వైఎస్ షర్మిల



- తిమ్మరాజుపేటలో రచ్చబండ కార్యక్రమం
- శ్రామికుల సమస్యలు విన్న వైఎస్ షర్మిల
- 100 రోజుల ఉపాధి హామీ అమలు చేయాలని డిమాండ్

అనకాపల్లి, యదార్థవాది విలేకరి, మార్చి 14 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎంజీఎన్ఆర్ఈజీఏ) చట్ట పరిరక్షణ యాత్రలో భాగంగా కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల అనకాపల్లి జిల్లాలో పర్యటించారు. ఎలమంచిలి నియోజకవర్గంలోని తిమ్మరాజుపేట గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని గ్రామస్థులు, శ్రామికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల అమలు తీరుపై గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రామికులు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ప్రకారం 100 రోజుల పని కల్పించాల్సి ఉన్నప్పటికీ తమకు పూర్తి స్థాయిలో పని ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనులకు కూడా వేతనాలు సమయానికి అందడం లేదని, నిబంధనల పేరుతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తమ కుటుంబాల జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ పనులు తగ్గిపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. వైఎస్ షర్మిల మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించేందుకు రూపొందించిన మన్రేగా చట్టం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో పేదరికాన్ని తగ్గించడంతో పాటు వలసలను నివారించవచ్చని పేర్కొన్నారు. శ్రామికులకు 100 రోజుల పని హామీ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని, శ్రామికులకు వారి హక్కుగా ఉన్న ఉపాధి అవకాశాలు అందించాల్సిన అవసరం ఉందని వైఎస్ షర్మిల అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మన్రేగా పునరుద్ధరణ పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు.



- చెక్కు అందజేసిన పార్టీ నాయకులు
- మానవతా దృక్పథంతో ముందుకొచ్చిన వైఎస్ జగన్

విశాఖపట్నం, యదార్థవాది విలేకరి, మార్చి 14 : అనారోగ్యంతో బాధపడుతున్న ఓ చిన్నారికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. వాలంటీర్‌గా పనిచేస్తున్న హబీబ్ కుమార్తె తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. చిన్నారి చికిత్సకు ఉపయోగపడేలా ఈ సహాయం అందించారని పార్టీ నాయకులు తెలిపారు. గతంలో వైఎస్ జగన్ విశాఖపట్నం పర్యటనకు వచ్చిన సమయంలో హబీబ్ కుటుంబ సభ్యులు ఆయనను కలిసి తమ సమస్యను వివరించారు. తన కుమార్తె అనారోగ్యంతో బాధపడుతున్నదని, చికిత్సకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని హబీబ్ జగన్ దృష్టికి తీసుకెళ్లాడు. చిన్నారి పరిస్థితిని చూసిన వైఎస్ జగన్ వెంటనే స్పందించి రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. వైఎస్ జగన్ ప్రకటించిన సహాయాన్ని పార్టీ నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు రూ.2 లక్షల చెక్కును కేకే రాజు, వాసుపల్లి గణేష్ కుమార్ హబీబ్ కుటుంబ సభ్యులకు అందించారు. చిన్నారి చికిత్సకు ఈ నిధులు ఉపయోగపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుమార్తె చికిత్సకు సహాయం అందించడం ఎంతో ఉపశమనంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో సహాయం అందించడం ద్వారా ఆయన మానవతా దృక్పథాన్ని చూపించారని కుటుంబ సభ్యులు అభిప్రాయపడ్డారు.

## పెళ్లి పేరుతో మోసం



శ్రీకాకుళం, యదార్థవాది విలేకరి, మార్చి 14 : సోషల్ మీడియా ద్వారా యువతులతో పరిచయం పెంచుకుని మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. విశాఖపట్నంలోని ద్వారకా బస్టాండ్ సమీపంలోని ఓ పార్లర్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా లింగాపూర్ గ్రామానికి చెందిన గాజు అనిల్ కుమార్ అనే వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా యువతులను పరిచయం చేసుకుని మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై యువతి ఫిర్యాదు చేయడంతో కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సోంపేట మండలం జగతికేసుపురం గ్రామానికి చెందిన ఓ యువతితో పరిచయం పెంచుకున్నాడు. కొంతకాలం ఆమెతో సన్నిహితంగా మాట్లాడి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 26, 2026న కాశీబుగ్గలోని కేవీఆర్ లాడ్జ్ వద్ద కలుసుకుని యువతి వద్ద ఉన్న సుమారు మూడు తులాల బంగారు నగలను తీసుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. యువతి మోసపోయినట్లు గుర్తించి కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడు విశాఖపట్నంలో ఉన్నట్లు గుర్తించారు. అనంతరం అక్కడికి వెళ్లి గాజు అనిల్ కుమార్‌ను అరెస్ట్ చేసి యువతి నుంచి తీసుకున్న బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ టౌన్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. సోషల్ మీడియాలో పరిచయమైన వ్యక్తులను నమ్మి వ్యక్తిగతంగా కలవడానికి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలియని వ్యక్తుల మాటలకు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

### ఇద్దరు పిల్లలను చంపి
## తల్లి ఆత్మహత్య

కర్నూలు, యదార్థవాది విలేకరి, మార్చి 14 : ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా ఓ తల్లి తన ఇద్దరు చిన్నారులను చంపి అనంతరం తానూ ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనతో గార్గేయపురం ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. పోలీసుల వివరాల ప్రకారం గార్గేయపురం గ్రామానికి చెందిన రాజేశ్వరి (35) అనే వివాహితకు కుటుంబ సమస్యలు ఉన్నట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం ఆమె తన ఇద్దరు కుమారులు అబ్రహం (3), సుకుమార్ (6)లను తీసుకుని గ్రామ సమీపంలోని చెరువు వద్దకు వెళ్లింది. అక్కడ ఇద్దరు పిల్లలను చెరువులోకి తోసి అనంతరం తానూ చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో చెరువులో నుంచి ముగ్గురి మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



- రైతులకు నిరంతర విద్యుత్ అందించాలని ఆదేశం
- శాఖల సమన్వయంతో రైతులకు సహాయం చేయాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, యదార్థవాది విలేకరి, మార్చి 14 : జిల్లాలో పంటల పరిస్థితి, సాగునీటి అందుబాటు మరియు విద్యుత్ సరఫరా అంశాలపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష నిర్వహించారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ సమావేశంలో నీటి పారుదల, ఎన్‌పీడీసీఎల్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జిల్లాలో ప్రస్తుతం సాగులో ఉన్న పంటల స్థితిగతులను కలెక్టర్ వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగులో ఉన్న పంటలకు తగిన విధంగా సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. నీటి వనరులు, నీటి వినియోగ నిర్వహణకు సంబంధించిన సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ఆయకట్టుల పరిధి, కాలువల సామర్థ్యం వంటి అంశాలపై స్పష్టమైన వివరాలు అందించాలని అధికారులకు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా నిరంతరంగా అందించాల్సిందిగా ఎన్‌పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పంటల సాగు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని సూచించారు. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు సంబంధిత శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. పంటల పరిస్థితి, సాగునీటి అందుబాటు వంటి అంశాలపై వారానికి రెండు రోజుల పాటు తప్పనిసరిగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## పదో తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి



- కలెక్టర్ రిజ్వాన్ బాషా
- గద్వాల జిల్లా కేంద్రంలో పరీక్షా కేంద్రం తనిఖీ
- విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశం
- సీసీ కెమెరాలు, 144 సెక్షన్ అమలు చేయాలని సూచన

గద్వాల, యదార్థవాది విలేకరి, మార్చి 14 : పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణ తీరు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను సమీక్షించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు లేదా ఇతరులు ఎవరూ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని ఆయన తెలిపారు. పరీక్షల పారదర్శకతకు భంగం కలగకుండా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. వేసవి కాలం దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, ఫ్యాన్లు, సరిపడా వెలుతురు వంటి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అవసరమైతే ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచి విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం అవసరమని అన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి , జిల్లా పరీక్షల సమన్వయకర్త శ్రీనివాసులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.

- ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న వేడుక



విజయవాడ, యదార్థవాది విలేకరి, మార్చి 14 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా కోమటి జయరాం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విజయవాడలో ఘనంగా 'ఆత్మీయ అభినందన సభ' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ పాల్గొని కోమటి జయరాంకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం వైభవంగా సాగగా పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో పెంచడం వంటి అంశాల్లో ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి పాత్ర కీలకమని పేర్కొన్నారు. కోమటి జయరాం తన అనుభవం, పరిచయాలతో రాష్ట్రానికి మరింత మేలు చేసే ంగాలకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని కోమటి జయరాంకు అభినందనలు తెలియజేశారు. కోమటి జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విదేశాల్లో ఉన్న భారతీయులు మరియు పెట్టుబడిదారులతో సమన్వయం చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడేందుకు ప్రయత్నిస్తానని పేర్కొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తున్నారు



- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- పాయకరావుపేటలో శ్రామికులతో కలిసి కరువు పని
- కాంగ్రెస్ పరిరక్షణ యాత్రలో భాగంగా కార్యక్రమం
- 100 రోజుల ఉపాధిపై కార్మికులకు భరోసా

పాయకరావుపేట, యదార్థవాది విలేకరి, మార్చి 14 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు ముఖ్యమైన ఆధారమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. గ్రామాల్లో పేదరికాన్ని తగ్గించి, వలసలను నిరోధించి, గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేసిన గొప్ప పథకం ఇదేనని ఆమె తెలిపారు. అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని బలహీనపరుస్తోందని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా పాయకరావుపేటలో శ్రామికులతో కలిసి ఆమె కరువు పనిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో తగిన పనులు కల్పించకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె విమర్శించారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని, అలాంటి కీలక పథకాన్ని బలహీనపరచడం సరైంది కాదని ఆమె అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి గ్రామీణ కార్మికులకు 100 రోజుల ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించేందుకు పోరాటం కొనసాగిస్తామని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. గ్రామీణ పేదల జీవనోపాధిని కాపాడేందుకు మరియు వారికి హక్కుగా లభించాల్సిన ఉపాధిని నిర్ధారించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆమె తెలిపారు.

# గ్రామ సభలు నిర్వహించిన మంత్రి పొంగూరు నారాయణ



- అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తామని హామీ
- ఆరు నెలల్లో పనులు పూర్తి చేస్తామని స్పష్టం
- గ్రామస్థుల సూచనలతో అభివృద్ధి పనులు చేపట్టనున్న ప్రభుత్వం

అమరావతి, యదార్థవాది విలేకరి, మార్చి 14 : రాజధాని ప్రాంతంలోని అనంతవరం, నెక్కల్లు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మరియు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అధికారులు కూడా పాల్గొన్నారు. రాజధాని అభివృద్ధి పనులపై గ్రామస్థులతో మంత్రి నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజధాని గ్రామాల్లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. భూగర్భ జల సరఫరా వ్యవస్థలు, వర్షపు నీటి కాలువలు, వీధి దీపాలు, సిమెంట్ రహదారులు వంటి సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాజధాని ప్రాంతాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాజధాని అభివృద్ధి పనుల అమలుకు స్పష్టమైన ప్రణాళిక సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. గ్రామస్థుల సూచనలు మరియు సమస్యలను పరిగణనలోకి తీసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ద్వారా రాజధాని ప్రాంతాన్ని వేగంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి ఆరు నెలలలోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు మంత్రి తెలిపారు. రాజధాని గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల సహకారంతో అమరావతిని ఒక ఆధునిక రాజధానిగా తీర్చిదిద్దుతామని మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.

# 'వనరాణి మినీ ట్రైన్' పునఃప్రారంభం

- పర్యాటకానికి కొత్త ఊపునిచ్చే ప్రయత్నం
- పర్యావరణ హిత బ్యాటరీ ఇంజిన్‌తో ఆధునికీకరణ
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



ముంబై, యదార్థవాది విలేకరి, మార్చి 14 : ముంబైలోని సంజయ్ గాంధీ నేషనల్ పార్క్‌లో 'వనరాణి మినీ ట్రైన్' పునఃప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మహారాష్ట్ర అటవీ శాఖ మంత్రి గణేష్ నాయక్‌తో కలిసి పాల్గొన్నారు. పర్యాటకులను ఆకర్షించే ఈ ప్రత్యేక మినీ ట్రైన్ సేవను ఆధునికీకరించి మళ్లీ ప్రారంభించడం పార్క్ అభివృద్ధిలో ముఖ్యమైన అడుగుగా అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు మినీ ట్రైన్‌ను ఆధునిక సాంకేతికతతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పర్యావరణానికి హాని కలగకుండా బ్యాటరీ ఆధారిత శక్తి సామర్థ్యంతో పనిచేసే కొత్త ఇంజిన్‌ను ఇందులో ఏర్పాటు చేశారని వివరించారు. అలాగే ఆధునిక కోచ్‌లు, ట్రాక్ పరిసరాల్లో అందమైన ల్యాండ్‌స్కేపింగ్, అలంకరణ పనులు చేపట్టడం ద్వారా ప్రయాణికులకు మరింత ఆకర్షణీయ అనుభవం కల్పించనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సంజయ్ గాంధీ నేషనల్ పార్క్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య పెరగడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రోత్సాహం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రకృతి సంరక్షణతో పాటు అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుతూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని అన్నారు.

## గ్యాస్ కొరత వేళ బ్లాక్ మార్కెటింగ్‌పై చర్యలు

- ఆరుగురు అరెస్ట్ – 24 మందిపై కేసులు నమోదు
- గ్యాస్ గోదాంలలో విస్తృత సోదాలు
- హార్ముజ్ సంక్షోభం పేరుతో అక్రమ విక్రయాలు

లక్నో, యదార్థవాది విలేకరి, మార్చి 14 : గ్యాస్ కొరత నేపథ్యంలో బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న వారిపై ఉత్తరప్రదేశ్ ఆహార, పౌర సరఫరాల శాఖ కఠిన చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సోదాల్లో ఆరుగురిని అరెస్ట్ చేసి 24 మందిపై కేసులు నమోదు చేశారు. పశ్చిమాసియాలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా హార్ముజ్ జలసంధి గుండా చమురు రవాణాకు అంతరాయం ఏర్పడినట్లు వార్తలు రావడంతో దేశంలో గ్యాస్ కొరతపై పుకార్లు వ్యాపించాయి. ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని చెబుతున్నప్పటికీ ప్రజల్లో ఆందోళన పెరగడంతో గ్యాస్ సిలిండర్లకు డిమాండ్ అధికమైంది. ఈ పరిస్థితిని కొందరు డిస్ట్రిబ్యూటర్లు మరియు మధ్యవర్తులు ఆసరాగా చేసుకుని గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అధిక ధరలు చెల్లించిన వారికి గ్యాస్ సిలిండర్లను అక్రమంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో లక్నో నగరంలో మొత్తం 1,483 ప్రాంతాల్లో ఆహార, పౌర సరఫరాల శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు.



# కాళ్లు లేదా పాదాలు విపరీతమైన నొప్పిగా ఉన్నాయా..?

### అయితే ఈ చిట్కాలను పాటించండి..!

శారీరక శ్రమ లేదా వ్యాయామం అధికంగా చేసినప్పుడు, వాకింగ్, రన్నింగ్ ఎక్కువ సేపు చేసినా, లేదా పలు ఇతర కారణాల వల్ల కూడా మనకకు అప్పుడప్పుడు కాళ్ల నొప్పులు వస్తుంటాయి. సాధారణంగా ఒక రోజు విశ్రాంతి తీసుకుంటే ఈ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే కొందరికి కాళ్ల నొప్పులు అంత త్వరగా తగ్గవు. పైగా పోషకాహార లోపం, అసౌకర్యవంతమైన పాదరక్షలను ధరించడం, ఆర్థరైటిస్, అధికంగా బరువు ఉండడం వంటి సమస్యలు ఉన్నవారికి కాళ్ల నొప్పులు వస్తే ఇంకా ఎక్కువ ఇబ్బంది కలుగుతుంది. అయితే ఈ నొప్పులు తగ్గేందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పలు పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అందుకు గాను పలు చిట్కాలను పాటించాల్సి ఉంటుంది.

**ఎప్సం సాల్ట్, నీలగిరి తైలం..**

ఒక బకెట్‌లో సగం వరకు గోరు వెచ్చని నీళ్లను తీసుకుని అందులో కాస్త ఎప్సం సాల్ట్‌ను వేసి కలిపి ఆ బకెట్‌లో కాళ్లను ముంచి ఉంచాలి. ఇలా 15 నిమిషాల పాటు ఉంచితే నొప్పుల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. అలాగే వేడి నీటిలో టవల్‌ను ముంచి దాంతో కాపడం పెడుతున్నా కూడా నొప్పులు తగ్గిపోతాయి. కాళ్లు లేదా పాదాల నొప్పులను తగ్గించేందుకు నీలగిరి తైలం బాగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ఒక బకెట్ లో వేడి నీటిని పోసి అందులో కొద్దిగా నీలగిరి తైలం వేయాలి. అనంతరం అందులో కాళ్ళను ఉంచాలి. మోకాళ్ళ వరకు కాళ్ళను బకెట్ లో ముంచి ఉంచాలి. 15 నిమిషాల పాటు కాళ్ళను అలా ఉంచితే కాళ్ళ నొప్పులు తగ్గుతయి. తర్వాత కాళ్ళను బయటికి తీసి సాధారణ నీటితో కడుక్కోవాలి. దీంతో కాళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**పుదీనా టీ, మెంతుల నీళ్లు..**

నీలగిరి తైలంకు బదులుగా యాపిల్ సైడర్ వెనిగర్‌ను కూడా ఉయోగించవచ్చు. దీంతో కూడా కాళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఇక నొప్పి ఉన్న ప్రదేశంపై మంచు ముక్కలు ఉండే ఐస్ ప్యాక్‌తోనూ కాపడం పెట్టినట్లు పెట్టాలి. కొద్ది నిమిషాల పాటు మర్దనా చేసినట్లు ఐస్ ప్యాక్‌ను రాయాలి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. వాపులు తగ్గుతాయి. కాళ్ల నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. పుదీనా ఆకులతో టీ తయారు చేసుకుని తాగడం వల్ల కూడా కాళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. అలాగే రెండు గ్లాసుల నీటిని తీసుకుని అందులో ఒక టేబుల్ స్పూన్ మెంతులను రాత్రిపూట నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయాన్నే పరగడుపునే ఆ నీటిని తాగాలి. మెంతుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి.

**విటమిన్ డి ఆహారాలు..**

విటమిన్ డి లోపం ఉన్నవారిలోనూ కాళ్లు లేదా కండరాలు నొప్పులకు గురవుతుంటాయి. కనుక విటమిన్ డి ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది. విటమిన్ డి మనకు ఎక్కువగా చేపలు, మాంసం, కోడిగుడ్డు పచ్చ సొన, తృణ ధాన్యాలు, పుట్ట గొడుగులు, సోయా మిల్క్, ఓట్ మీల్ వంటి ఆహారాలలో లభిస్తుంది. అలాగే నిత్యం ఉదయాన్నే కొంత సేపు సూర్యరశ్మిలో నిలబడాలి. దీంతో కూడా మనకు విటమిన్ డి లభిస్తుంది. ఇలా పలు చిట్కాలను పాటిస్తూ ఆయా ఆహారాలను తింటుంటే కాళ్లు, పాదాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

లు, డయాబెటిస్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. 40 ఏళ్లకు పైబడిన వారిలో నెమ్మ దిగా ఈ వ్యాధుల ప్రభావం కనిపిస్తుంది. అయితే ఆహారం విష యంలో పలు మార్పులు చేసుకుంటే ఈ వ్యాధులు రాకుండా వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా ఉండవచ్చు. 40 ఏళ్లకు పైబడిన వారు కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. వీటి వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. వృద్ధాప్యంలో వచ్చే వ్యాధు లు రాకుండా అడ్డుకట్ట వేస్తాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.



**చేపలు, కోడిగుడ్లు..**

చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గేలా చేస్తాయి. రక్త నాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా చూస్తాయి. దీని వల్ల గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. 40 ఏళ్లకు పైబడిన వారు చేపలను తరచూ తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే కోడిగుడ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వయస్సు మీద పడే కొద్దీ శరీరంలో క్యాల్షియం మోతాదు తగ్గిపోతుంది. దీంతో ఎముకలు బలహీనంగా మారుతాయి. అలాగే కండరాలు కూడా బలహీనంగా మారుతాయి. కానీ కోడిగుడ్లను తింటే క్యాల్షియం, ప్రోటీన్లను పొందవచ్చు. దీంతో ఎముకలు, కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్యంలో కూడా చురుగ్గా ఉంటారు. బలహీనంగా లేకుండా యాక్టివ్‌గా ఉండవచ్చు.

**అవకాడోలు, బెర్రీలు..**

అవకాడోల్లో మన శరీరానికి మేలు చేసే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్, బీపీ తగ్గేలా చేస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. అవకాడోలను తింటే బరువు తగ్గుతారు. 40 ఏళ్లకు పైబడిన వారు అవకాడోలను తింటే ఎంతో మేలు చేస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, క్రాన్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి ఫైబర్‌ను అధికంగా కలిగి ఉంటాయి. దీని వల్ల బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కనుక క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బాదంపప్పు, వాల్ నట్స్ వంటి గింజలను కూడా రోజూ తింటుండాలి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. గుండె పనితీరును మెరుగు పరుసాయి.

**బీట్ రూట్..**

40 ఏళ్లకు పైబడిన వారు రోజూ బీట్‌రూట్‌ను తింటుండాలి. బీట్ రూట్‌లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి బీపీని నియంత్రణలో ఉంచుతాయి. గుండె ఆరోగ్యంగా ఉండేలా చేసాయి. శరీరానికి ప్రోటీన్లు లభించేలా చూస్తాయి. దీని వల్ల శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బీట్ రూట్‌లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీ నియంత్రణలో ఉండేలా చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకుంటే 40 ఏళ్లకు పైబడిన వారు తమ ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. వృద్ధాప్యంలో ఎలాంటి వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి.

# ఆలుగడ్డలను తింటే అసలు మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..? వీటిని ఎవరు తినకూడదు..?

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక శాతం మంది తింటున్న కూరగాయల్లో ఆలుగడ్డలు కూడా ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా అనేక రకాల వెరైటీలకు చెందిన ఆలుగడ్డలు అందుబాటులో ఉన్నాయి. ఆలుగడ్డలను మన దేశంలోనూ చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. వేపుడు, కూర, పులుసు ఇలా రకరకాలుగా ఆలుగడ్డలను వండి తింటారు. ఆలుగడ్డలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఆలుగడ్డల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉండేలా చేస్తుంది. దీని వల్ల నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే గుండె పనితీరు మెరుగు పడుతుంది.



**రోగ నిరోధక వ్యవస్థకు..**

ఆలుగడ్డల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్ఠం చేస్తుంది. ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది. దీని వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి సైతం పెరుగుతుంది. దీంతో చర్మం, కీళ్ల ఆరోగ్యంగా ఉంటాయి. ఆలుగడ్డలను స్టార్చీ వెజిటబుల్‌గా పిలుస్తారు. అంటే వీటిల్లో సంక్లిష్టమైన పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి నిరంతరం శక్తిని అందించడంలో సహాయం చేస్తాయి. అందువల్ల నీరసం, అలసట ఉన్నవారు, శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసిన వారు ఆలుగడ్డలను తింటే త్వరగా శక్తి లభిస్తుంది. మళ్లీ ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. ఆలుగడ్డలను పొట్టుతో సహా తినాల్సి ఉంటుంది. దీని వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఫైబర్ వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. పొట్ట నిండుగా ఉన్న భావను కలిగిస్తుంది. దీంతో బరువును నియంత్రణలో ఉంచుకోవడం తేలికవుతుంది.

**మెదడు పనితీరుకు..**

ఆలుగడ్డల్లో ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయం చేస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. ఆలుగడ్డల్లో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. దీని వల్ల మన శరీరంలో సుమారుగా 100కు పైగా ఎంజైమ్‌ల చర్యలు నియంత్రించబడతాయి. ఈ ఎంజైమ్‌ల వల్ల మెదడు అభివృద్ధి చెందుతుంది. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా మారుతారు. మెదడులో న్యూరోట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా ఆలుగడ్డలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

**ఎవరు తినకూడదు..**

ఆలుగడ్డలు ఆరోగ్యకరమే అయినప్పటికీ వాటిని కేవలం ఉడకబెట్టి, అది కూడా పొట్టుతో సహా తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఆలుగడ్డలను వేయించినా లేదా చిప్స్ రూపంలో తిన్నా మేలు జరగకపోగా శరీరానికి హాని కలుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఇక పలు రకాల వ్యాధులు లేదా అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఆలుగడ్డలను తినకూడదని అంటున్నారు. ముఖ్యంగా డయాబెటిస్ లేదా ఇన్సులిన్ రెసిస్టెన్స్ అధికంగా ఉన్నవారు ఆలుగడ్డలను అసలు తినకూడదు. లేదంటే షుగర్ లెవల్స్ మరింత పెరిగే ప్రమాదం ఉంటుంది. అలాగే బరువు తగ్గాలని డైట్‌ను పాటించేవారు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఆలుగడ్డలకు దూరంగా ఉండాలి. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ వీటిని తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ ఆహారాలను తీసుకుంటే తెల్ల రక్త కణాల సంఖ్యను గణనీయంగా పెంచుకోవచ్చు..

### రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు..

సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టాలన్నా, ఇతర రోగాలు రాకుండా శరీరాన్ని రక్షించాలన్నా మన రోగ నిరోధక వ్యవస్థ ఎంతో పనిచేస్తుంది. నిత్యం సూక్ష్మ క్రిములు శరీరంలో చేరి రోగాలను కలగజేయకుండా అడ్డుకుంటుంది. అందుకు గాను ఆ వ్యవస్థ నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటుంది. ఈ క్రమంలోనే సూక్ష్మ క్రిములను నశింపజేయడంలో తెల్ల రక్త కణాలు ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తాయి. మన శరీరంలో తెల్ల రక్త కణాల సంఖ్య సరిగ్గా ఉంటేనే రోగాలు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. రోగ నిరోధక వ్యవస్థ ఎల్లప్పుడూ తెల్ల రక్త కణాలను ఉత్పత్తి చేస్తూనే ఉంటుంది. క్రిములతో పోరాడే తెల్ల రక్త కణాలు నశిస్తాయి. దీంతో వాటి స్థానంలో కొత్త కణాలను రోగ నిరోధక వ్యవస్థ ఉత్పత్తి చేస్తుంది. అయితే అలా తయారు చేయాలంటే రోగ నిరోధక వ్యవస్థకు అవసరం అయిన పోషకాలను మనం అందించాలి. అప్పుడే తెల్ల రక్త కణాల సంఖ్య పెరుగుతుంది. దీంతో రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఇక తెల్ల రక్త కణాల ఉత్పత్తికి గాను రోగ నిరోధక వ్యవస్థకు అవసరం అయిన పోషకాలను అందించేందుకు మనం కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. వీటి వల్ల రోగ నిరోధక వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది.



**విటమిన్ ఇ, జింక్..**

విటమిన్ ఇ ఉన్న ఆహారాలను తింటుంటే రోగ నిరోధక వ్యవస్థకు కావల్సిన బలం లభిస్తుంది. దీంతో తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. మనకు రోజుకు దాదాపుగా 60 మిల్లీగ్రాముల మోతాదులో విటమిన్ ఇ లభించాలి. ఇందుకు గాను విటమిన్ ఇ అధికంగా ఉండే బాదంపప్పు, అవకాడో, కొత్తిమీర, చేపలు, గుమ్మడికాయ విత్తనాలు, అవిసె గింజలు వంటి ఆహారాలను తింటుండాలి. వీటిని తింటుంటే తెల్ల రక్త కణాల సంఖ్య పెరుగుతుంది. రోగాలు రాకుండా ఉంటాయి. జింక్ ఉండే ఆహారాలను రోజూ తింటున్నా కూడా తెల్ల రక్త కణాల సంఖ్య పెరుగుతుంది. జింక్ మనకు రోజుకు సుమారుగా 20 మిల్లీగ్రాముల మోతాదులో అవసరం అవుతుంది. సముద్రపు ఆహారం, తృణ ధాన్యాలు, పాలు, పాల ఉత్పత్తులు, గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలను తినడం వల్ల జింక్ లభిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

**సెలీనియం, విటమిన్ సి..**

సెలీనియం మనకు రోజుకు 200 మైక్రోగ్రాముల మోతాదులో కావాలి. ఇది కూడా రోగ నిరోధక వ్యవస్థ పనితీరుకు సహాయం చేస్తుంది. చేపలు, చికెన్, యాపిల్ పండ్లు, వెల్లుల్లి, టమాటాలు, గుమ్మడికాయ విత్తనాలను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తెల్ల రక్త కణాలు అధికంగా ఉత్పత్తి అవుతాయి. రోగాలు రాకుండా ఉంటాయి. రోజూ గ్రీన్ టీని సేవిస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. తెల్ల రక్త కణాల సంఖ్య పెరిగేలా చేస్తుంది. విటమిన్ సి వల్ల మన శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తెల్ల రక్త కణాల సంఖ్య రెట్టింపు అవుతుంది. వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. నారింజ, కివిలు, నిమ్మకాయలు, క్యాప్సికం, పైనాపిల్, బొప్పాయి తినడం వల్ల విటమిన్ సి సమృద్ధిగా లభిస్తుంది.

**ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ ఎ..**

టమాటాలు, నారింజ, బొప్పాయి, చిలగడదుంపలు, క్యారెట్లు, యాపిల్స్ వంటి ఆహారాల్లో కెరోటినాయిడ్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చూస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. చేపలు, అవిసె గింజెలు, నట్స్‌లలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడంలో దోహదపడతాయి. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. విటమిన్ ఎ అధికంగా ఉండే యాపిల్ పండ్లు, క్యారెట్లు, పాలకూర వంటి ఆహారాలను తింటున్నా కూడా మేలు జరుగుతుంది. తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇవి మనకు రోగాలు రాకుండా చూస్తాయి. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా ఆయా ఆహారాలను తింటుంటే తెల్ల రక్త కణాల సంఖ్యను పెంచుకుని రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# పకడ్బందీగా పదో తరగతి పరీక్షల నిర్వహణ

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్, యదార్థవాది విలేకరి, మార్చి 14 : జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా సాగేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. శనివారం మొదటిరోజు కరీంనగర్లో ఓల్డ్ హై స్కూల్, ధన్గర్ వాడి పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్రశాలలు మరుగుదొడ్లు తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కమిషనర్ తనిఖీ..**

సాయి కృష్ణ థియేటర్ సమీపంలో ఎస్సార్ డిజె స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా నిర్వహణ తీరు తెన్నులను పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న



అధికారులకు తగిన సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని ఎక్కడా ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వసతులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని సూచించారు.

# చెత్త కుప్పల నుంచి కళాత్మక నిర్మాణాలు

- హనుమకొండలో 'వేస్ట్ టు ఆర్ట్' కార్యక్రమం
- జీవీ పాయింట్ వద్ద చెత్త ప్రదేశం అందంగా మార్పు
- పునర్వినియోగ పదార్థాలతో కళాత్మక నిర్మాణాలు
- శుభ్రతతో పాటు పచ్చదనానికి ప్రాధాన్యం



హనుమకొండ, యదార్థవాది విలేకరి, మార్చి 14 : హనుమకొండ నగరంలో చెత్త కుప్పలుగా మారిన ప్రదేశాలను అందమైన కళాత్మక నిర్మాణాలుగా మార్చే 'వేస్ట్ టు ఆర్ట్' కార్యక్రమాన్ని నగర పాలక సంస్థలు చేపట్టాయి. ఇందులో భాగంగా హనుమకొండలోని జీవీ పాయింట్ వద్ద గతంలో చెత్త పడేసే ప్రదేశాన్ని పునర్వినియోగ పదార్థాలతో ఆకర్షణీయమైన కళాత్మక నిర్మాణాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఈ చర్య నగరాన్ని శుభ్రంగా ఉంచడమే కాకుండా ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంచే ప్రయత్నంగా భావిస్తున్నారు. ప్లాస్టిక్, ఇనుము, పాత వస్తువులు వంటి వ్యర్థ పదార్థాలను వినియోగించి వివిధ కళాకృతులను రూపొందిస్తున్నారు. ఈ విధంగా వ్యర్థాలను పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణానికి మేలు కలుగుతుందని అధికారులు తెలిపారు. చెత్తగా భావించే పదార్థాలను సృజనాత్మక కళాఖండాలుగా మార్చడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. హనుమకొండలోని జీవీ పాయింట్తో పాటు నగరంలోని ఇతర ముఖ్య కూడళ్లలో కూడా ఇలాంటి 'వేస్ట్ టు ఆర్ట్' ప్రాజెక్టులను చేపడుతున్నారు. నగరాన్ని అందంగా తీర్చిదిద్దడం, ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించడం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సాహం ఇవ్వడం ఈ కార్యక్రమం లక్ష్యంగా ఉంది. ఈ చర్యలతో నగరంలో శుభ్రతను పెంపొందించడమే కాకుండా పచ్చదనాన్ని కూడా ప్రోత్సహిస్తున్నామని అధికారులు తెలిపారు. పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన నగరంగా హనుమకొండను అభివృద్ధి చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు



ఆసిఫాబాద్, యదార్థవాది విలేకరి, మార్చి 14 : పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ఆసిఫాబాద్ పట్టణంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు పోలీసు అధికారి చిత్తరంజన్ ఐపీఎస్ పరిశీలించారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు ఎలా ఉన్నాయో స్వయంగా పరిశీలించి అధికారులకు అవస రమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఏఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి అనుకూల వాతావరణం కల్పించేందుకు 163 బీఎన్ఎస్ఎస్ చట్టం కింద సెక్షన్ 144 అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనవసరంగా గుమికూడకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి ఆదేశించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి గందరగోళ పరిస్థితులు ఏర్పడకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన సూచించారు. విద్యార్థులు పరీక్షలకు ఆలస్యమవకుండా సకాలంలో కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కూడా చేపట్టాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా పోలీసు శాఖ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో కలిసి పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు మరియు ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించాలని ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ కోరారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ



**జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత**

జగిత్యాల, యదార్థవాది విలేకరి, మార్చి 14 : పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా శనివారం జగిత్యాలలోని ప్రభుత్వ పాఠశాల (పురానిపేట) పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, తహసీల్దార్ రామ్మోహన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్కలు పెంచాలి




- మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సరీల్లో పరిశీలన

రాజన్న సిరిసిల్ల, యదార్థవాది విలేకరి, మార్చి 14 : గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్కలను నర్సరీల్లో పెంచాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని సాయి నగర్, జే పీ నగర్ లో సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా నర్సరీల్లో ఎన్ని రకాలు, ఎన్ని మొక్కలు పెంచుతున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీ మొత్తం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలోని నర్సరీలో రోడ్ల వెంట, అలాగే ఇతర చోట్ల నాటే మొక్కలతో పాటుగా గృహ వినియోగానికి ఉపయోగపడే మొక్కలు సైతం పెంచాలని సూచించారు. మునగ, పండ్ల, ఇతర రకాల మొక్కలను నర్సరీల్లో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో మొక్కలకు నీటిని పడుతూ సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం మొక్కలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. పరిశీలనలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఆర్డిఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆర్య వైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా

- బెలిదే శ్రీనివాసులు



సూర్యాపేట, యదార్థవాది విలేకరి, మార్చి 14 : సూర్యాపేట ఆర్యవైశ్యుల అభివృద్ధి కి నా వంతుగా కృషి చేస్తానని వ్యాపారవేత్త బెలిదే శ్రీనివాసులు తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లో గల సుధాకర్ పివిసి కార్యాలయంలో సుధాకర్ పివిసి ఎండి, సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బెలిదే శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పట్టణ అధ్యక్షుడిగా పోటీ చేయనున్నట్లు తెలిపారు. మద్దతు తెలుపవలసిందిగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని అన్నారు. వీరి వెంట సూర్యాపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల సత్య నారాయణ, సుధా బ్యాంకు వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, బిక్కుమల్ల కృష్ణ, చంద్ర మోహన్, ఉప్పల శ్రవణ్, వంగవీటి రమేష్, మనసాని నాగేశ్వరరావు, గుండా వెంకన్న బొల్లం సురేష్, శ్రీకాకుళపు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న మరణం

## న్యాయవాదులకు తీరనిలోటు



సూర్యాపేట, యదార్థవాది విలేకరి, మార్చి 14 : మారపాక వెంకన్న మరణం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు)కు తీరనిలోటు అని రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. మారపాక వెంకన్న పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతు న్యాయవాదుల కోసం వారి హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిన మారుపాక వెంకన్న మన మధ్య లేక పోవడం తీరని లోటు అని వారు అన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం జూనియర్ న్యాయ వాదులకు 10000 వేలు స్టైఫండ్ ఇవ్వాలని పోరాటాలు నిర్వహించినటువంటి వ్యక్తి మనమందు లేక పోవడం ఉద్యమానికి తీరని లోటు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఏ రంగారావు, నల్గొండ జిల్లా కార్యదర్శి అనంత శంకరయ్య, యాదాద్రి జిల్లా నాయకులు యాదసు యాదయ్య బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు కొంపెల్లి లింగయ్య, మాజీ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది మోదుగు వెంకటరెడ్డి, సూర్యపేట న్యాయవాదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్ట కొండ సత్యనారాయణ, కెవిఎస్ రాష్ట్ర నాయకులు కోట గోపి, కంచర్ల శరత్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన మెదక్ ఆర్డిఓ



మెదక్, యదార్థవాది విలేకరి మార్చి 14 : పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు శనివారం ఆర్డీఓ , రమాదేవి ఎస్ఎస్సి మహేందర్ పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ న్యూ హై స్కూల్, సెయింట్ డాన్ బాస్కో స్కూల్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ఇతర అవసరమైన సదుపాయాలు తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకోవడం జరిగిందని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అలాగే పరీక్షల నిర్వహణలో నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, హెల్త్ క్యాంప్ సిబ్బంది, పోలీస్ సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, **BINGI SATHAIAH** YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM
TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519